# బహిరంగ మలవిసర్జన చేయరాదు

**వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా మరుగుదొడ్ల విని యోగంపై ప్రజలకు అవగాహన**



పరిగి: ఖుదావంద్‌పూర్‌లో మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో కరీం

పరిగి, నవంబర్ 19: మరుగుదొడ్లు వినియోగించుకోవడంతోపాటు వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిగి ఎంపీడీవో ఎం.ఎ.కరీం సూచించారు. వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా మంగళవారం పరిగి మండలం సయ్యద్‌పల్లి, రాపోల్, ఖుదావంద్‌పూర్ గ్రామాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.ఎ.కరీం సందర్శించి మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్డి మన ఆత్మగౌరవమని, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఆరుబయట మలమూత్ర విసర్జన చేయడం ద్వారా అనేక రోగాలు వస్తాయన్నారు. అందువల్ల తప్పని సరిగా మరుగుదొడ్లు వినియోగించుకోవాల్సిందిగా ఆయన సూచించారు. అనంతరం గ్రామాల్లో కులగణన సర్వేను ఎంపీడీవో పరిశీలించారు. ప్రతి ఇంటి ఆవరణలోనూ ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరశురాంరెడ్డి, నాయకులు గుండు వెంకటేశ్, రాకేశ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నాగవర్ధన్, మహ్మద్ అయూబ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**కులకచర్ల:** ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలని, బహిరంగ మలవిసర్జన చేయరాదని కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి, ముజాహిద్‌పూర్ గ్రామాల్లో గ్రామస్తులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. మరుగుదొడ్డికి వెళ్లిన వెంటనే చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు రాకుండా ఉంటాయని తెలిపారు. మరుగుదొడ్డి లేని వారికి కొత్తగా మరుగుదొడ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోశ్, గ్రామస్తులు పాల్గొన్నారు. ముజాహిద్‌పూర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులు ఎస్‌బీఎం ప్రదర్శన, మానవహారం నిర్మించి ఆకట్టుకున్నారు.




కులకచర్ల: ముజాహిద్‌పూర్‌లో పంచాయతీ కార్మికులను సన్మానిస్తున్న ఎంపీడీవో

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



రాంపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్

ధారూరు, నవంబర్ 19: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని ధారూరు పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాంపూర్‌తండా, గురుదొట్ల, నాగారం, మోమిన్‌కలాన్, తరిగోపుల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ అశోక్‌కుమార్, నాయకులు, రైతులు ఉన్నారు.

## పాత్రికేయులపై కేసు నమోదు

తాండూరు, నవంబర్ 19: ఇటీవల పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు జమిల్ మైనర్ బాలికను వేధిస్తున్నాడని పోలీస్ కేసు పెట్టకుండా చూసేందుకు, మీడియాలో వారి పేరు రాకుండా ఉండేందుకు రూ.మూడు లక్షలు ఇవ్వాలని బ్లాక్‌మెయిల్ చేసి రూ.2.50 లక్షలు తీసుకున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తాండూరు సీఐ శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ-1 నిందితుడిగా దీపక్‌రెడ్డి (యూఎస్‌ఎఫ్‌ఐ నాయకుడు), ఏ-2 నిందితుడిగా గౌస్ (నమస్తే తెలంగాణ, పెద్దేముల్ మండల రిపోర్టర్), ఏ-3 నిందితుడిగా ముకుందరెడ్డి (సాక్షి పెద్దేముల్ మండల రిపోర్టర్), ఏ-4 నిందితుడిగా లక్ష్మారెడ్డి (ఆంధ్రప్రభ పెద్దేముల్ మండల రిపోర్టర్)పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదైన వ్యక్తుల వివరాలను పూర్తి వివరాలతో వారు పనిచేస్తున్న సంస్థలకు పంపించనున్నట్లు సీఐ శ్రీని వాస్‌రెడ్డి తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎంతమంది ఉన్నారని, తమదైన శైలిలో విచారణ చేపట్టి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థి సంఘం పేరుతో, మీడియా పేరుతో ఎవరైనా.., ఎవరినైనా బయపెడితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కేసు నమోదైన విలేకరులు పరారీలో ఉన్నారని తెలిపారు. వెంటనే వారిని పట్టుకొని విచారణ అనంతరం రిమాండ్‌కు తరలిస్తామన్నారు.

## రూ.2.08 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణం



తాండూరు, నవంబర్ 19: తాండూరు మున్సిపల్ పరిధిలోని శివాజీచౌక్-మల్‌రెడ్డిపల్లి ప్రధాన రోడ్డుకు మోక్షం కలిగింది. తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి మంగళవారం స్థానిక నేతలతో కలిసి రూ.2.08 కోట్ల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తాండూరు అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని 36 వార్డులతో పాటు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్లు. డ్రైనేజీలకు ప్రత్యేక నిధులు విడుదల చేస్తున్నట్లు తెలి పారు. పెండింగ్‌లో ఉన్న పనులు కూడా వేగంగా పూర్తి చేస్తామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలు

తాండూరు రూరల్, నవంబర్ 19: తాండూరు మండలం, మిట్టబాసుపల్లి గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయుడు (హెచ్‌ఎం) రమేశ్ జాదవ్ విధులు ముగించుకొని, తాండూరు వైపు బైక్ పై వెళుతుండగా గౌతాపూర్ సమీపంలో ట్రాలీ ఆటో ఢీ కొట్టడంతో తీవ్రగాయాలపాలయ్యాడు. హుటాహుటిన చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా దవాఖానాకు తరలించారు. పరిస్థితి సీరియస్‌గా ఉందని వైద్యులు సూచించడంతో, హైదరాబాద్‌లోని ఓ దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు పై దర్యాప్తు జరుపుతున్నారు.

## రైతులు భోజన వసతిని వినియోగించుకోవాలి



మర్పల్లి, నవంబర్ 19: రైతులు భోజన వసతిని వినియోగించుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్‌యాదవ్ అన్నారు. మంగళవారం మార్కెట్ ఆవరణలోని పశువుల సంతలో రైతుల కోసం భోజన వసతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులు, క్రయవిక్రయాలు చేసే రైతులు దూర ప్రాంతాల నుంచి మార్కెట్‌కు వస్తుంటారని, వారికి భోజన వసతి కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సురేశ్ యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పసీయుద్దీన్, మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు రాచన్న, గోపాల్ నాయక్, మహేశ్ పాల్గొన్నారు

## వాలీబాల్ రాష్ట్ర జట్టుకు ఎంపిక



పరిగి, నవంబర్ 19: అండర్-14 విభాగం లో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు పరిగిలోని జడ్పీహెచ్‌ఎస్ నెం.1 విద్యార్థి రాకేశ్ ఎంపికయ్యారు. మెదక్ జిల్లా చేగుంట తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఈనెల 16, 17, 18 తేదీల్లో జరిగిన అండర్-14 68వ తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ చాంపియన్‌షిప్‌లో రంగారెడ్డి జిల్లా రన్నరప్‌గా నిలిచింది. రంగారెడ్డి జిల్లా జట్టులో ఆడిన పరిగి జెడ్పీహెచ్‌ఎస్ నెం.1లో 8వ తరగతి విద్యార్థి కె.రాకేశ్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. డిసెంబర్ 10వ తేదీ నుంచి వారణాసిలో జరిగే జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో రాకేశ్ తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ఆడనున్నారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన రాకేశ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, పిడి ఖాజ, ప్రవీణ్, ఇషాక్, వార్డెన్ రవీందర్, ఉపాధ్యాయులు అభినందించారు.

## సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన



బంట్వారం, నవంబర్18 : ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ఎన్యూమరేటర్లు చాలా జాగ్రత్తగా వివరాలు సేకరించాలని ఎంపీడీవో రాములు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొపునారం గ్రామంలో సర్వేను ఆయన పరిశీలించారు. ప్రజలు ఇచ్చిన సమాచారాన్ని మాత్రమే నమోదు చేసుకోవాలన్నారు. కొన్ని అంశాలు ఐచ్ఛికమని, వాటిని అదే విధంగా నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. స్థానిక నర్సరీ పనులను పరిశీలిస్తూ, వచ్చే ఏడాది నాటికి మొక్కలు సిద్ధంగా ఉండేలా చూడాలని ఎఫ్‌ఏకు సూచించారు.



పరిగి, నవంబర్ 19: పరిగి పట్టణం, మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన అయ్యప్పస్వామి మాలధారణ భక్తులు పాదయాత్రగా శబరిమలకు చేరుకున్నారు. అక్టోబర్ 15వ తేదీన పరిగి నుంచి గురుస్వాములు రమేశ్, దస్తయ్య, అంజయ్యల ఆధ్వర్యంలో 19 మంది అయ్యప్పస్వామి మాలధారణ భక్తులు పాదయాత్ర చేపట్టగా 35 రోజులకు శబరికి చేరుకున్నారు.

## బీసీల సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

తాండూరు, నవంబర్ 19: బీసీల కుల గణన చేపట్టాలని, రిజర్వేషన్లతో పాటు పలు సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25వ తేదీన హైదరాబాద్ రవీంద్ర భారతిలో తలపెట్టిన బీసీల సమరభేరిని విజయవంతం చేయాలని జాతీయ బీసీ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలో బీసీల సమరభేరి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏండ్లు గడుస్తున్నా బీసీలకు రాజ్యాధికారంలో సముచిత స్థానం దక్కడం లేదన్నారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా బీసీల తలరాతలు మారడం లేదన్నారు. బీసీల జనాభా ఎక్కువగా ఉన్నప్పటికి రాజకీయం, ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు లేకపోవడంతో బీసీలు అన్నిరంగాల్లో వెనుకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు బీసీల హక్కుల సాధనకు కలిసి కట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## పరిగిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



పరిగి, నవంబర్ 19 : పరిగి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పరిగి పట్టణంలోని 13వ వార్డులో రూ.20లక్షలతో సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన, ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని చెప్పారు. ప్రతి వార్డులోనూ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన పేర్కొ న్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, బ్లాక్ వన్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు సిద్ధాంతి పార్థసారథి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరశురాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, కౌన్సిలర్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఇరువర్గాల ఘర్షణ

తాండూరు రూరల్, నవంబర్ 19: ఇరువర్గాలు బాహాబాహీకి దిగడంతో మంగళవారం తాండూరు తహసీల్దార్ కార్యాలయం ముందు ఉద్రిక్తత ఏర్పడింది. రెండు వేర్వేరు పార్టీలకు చెందిన వారు ఒకరిపై ఒకరు నోరుపారేసుకున్నారు. కొంత మంది అధికార పార్టీకి చెందిన వారి పనులు కావడంలేదు ?కానీ, ప్రతిపక్ష పార్టీల నాయకుల పనులు అధికారులు చేస్తున్నారని ఒకరిపై ఒకరు నోరు పారేసుకున్నారు. అదీ కాస్తా ఘర్షణకు దారితీసింది. తహసీల్దార్ తారాసింగ్ కల్పించుకొని కార్యాలయం నుంచి బయటికి వెళ్లాలని ఆదేశించారు. కార్యాలయం బయట ఇరువర్గాలు బాహాబాహీకి దిగాయి. ఈ విషయాన్ని తహసీల్దార్ వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి, ఇరువర్గాలను సముదాయించి, అక్కడి నుంచి పంపించారు. దాంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, మునుగుల గిడ్డయ్య లక్ష్మీకాంత్‌రెడ్డి తండ్రి వెంకట్ రామ్‌రెడ్డి, వయస్సు 35 సం॥లు, నివాసము ఇం.నెం.18-204/7/6, ఈశ్వర్ కాలనీ, షాద్‌నగర్ గ్రామం, ఫరూఖ్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా వాస్తవ్యుల స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోను ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచినందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.

**షెడ్యూల్ ప్రాపర్టీ :** గ్రామము ఎలికట్ట, మండలం ఫరూఖ్‌నగర్, జిల్లా రంగారెడ్డి స్వాగత్ ఎయిర్‌పోర్ట్ సెంట్రల్‌లో సర్వేనం. 186 & 187 ప్లాట్ నం.61 సౌత్ పార్ట్‌లో 211 చదరపు గజముల ప్లాట్ కలదు.

**హద్దులు : తూర్పు:** ప్లాట్ నం -78, **పడమర:** 25 ఫీట్ల వైడ్ రోడ్డు , **ఉత్తరము:** ప్లాట్ నం - 61, **దక్షిణము:** ప్లాట్ నం - 62

**బి.రాజశేఖర్ రాజు,** అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, అమీర్‌పేట్ శ్రీనివాస్ తండ్రి శ్రీ॥శే. చంద్రయ్య వయస్సు 38 సం॥లు, వృత్తి:వ్యాపారము, నివాసము ఇం.నెం. 2-55, నాగారం గ్రామము, మహేశ్వరం మండలము, రంగారెడ్డి జిల్లా వాస్తవ్యుల స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోను ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచినందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.

**షెడ్యూల్ ప్రాపర్టీ :** గ్రామము నాగారం, మండలం మహేశ్వరం, జిల్లా రంగారెడ్డి, నాగారం గ్రామములో ప్లాటునం- 54వెస్ట్ పార్ట్ సర్వేనం- 56/అ/అ/1,లో 202 చదరపు గజముల ఖాళీ ప్లాటు కలదు.

**హద్దులు : తూర్పు:** 13ఫీట్లరోడ్డు మరియు ఈస్ట్ పార్ట్ ప్లాటునం-4, **పడమర:** నాగమ్మ స్థలము , **ఉత్తరము:** నాగమ్మ స్థలము, **దక్షిణము:** గులాబ్ సింగ్ ఖాళీ స్థలము.

**బి.రాజశేఖర్ రాజు,** అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, మంద సుధాకర్ తండ్రి పాపయ్య, వయస్సు 37 సం॥లు, వృత్తి వ్యాపారము, నివాసం ఇం.నెం.3-110, గ్రామము లింగారం, మండలం బాలానగర్ జిల్లా మహబూబ్‌నగర్ తెలంగాణ వాస్తవ్యుల స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోను ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించ గలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.

**షెడ్యూల్ ప్రాపర్టీ :** గ్రామము షాద్‌నగర్ పురపాలక సంఘం, చటాన్‌పల్లి గ్రామ శివారులో, మండలం ఫరూఖ్‌నగర్, జిల్లా రంగారెడ్డి సర్వే నం - 747, 748,749 & 750. శ్రీ రెవెన్యూలో ప్లాటునం - 132, 200 చదరపు గజముల ప్లాటు కలదు.

**హద్దులు : తూర్పు:** 33ఫీట్ల రోడ్డు, **పడమర:** ప్లాటు నెం- 129, **ఉత్తరము:** ప్లాటు నెం- 133, **దక్షిణము:** ప్లాటు నెం- 131.

**బి.రాజశేఖర్ రాజు,** అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**WANTED**

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

**LEASE / RENT**

★ శంకర్‌పల్లి నుండి కంది వెళ్లే మార్గం జులకల్ దగ్గర హైవే ప్రక్కన మాకు ఉన్న 4 ఎకరాల ఓపెన్ ల్యాండ్‌లో మీకు ఎంత అవసరం ఉంటే అంత మీ అవసరాలకు తగినట్టు గోదాం నిర్మించి ఇస్తాము... Cont: 9440801505, 9246540481.
NT-326856

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## 22న మాదాపూర్‌లో డ్రోన్లపై నిషేధం

**సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి**

సిటీబ్యూరో, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ): రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము నగర పర్యటన నేపథ్యంలో ఈ నెల 22వ తేదీన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫ్లయింగ్ జోన్‌పై ఆంక్షలు విధిస్తున్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి వెల్లడించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 2019, మే 10న జారీ చేసిన ఆదేశాల మేరకు నిషేధం విధించినట్టు పేర్కొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రోన్లు, పారాగ్లైడర్స్, లైట్ ఎయిర్ క్రాఫ్ట్స్ వంటివి గాలిలోకి ఎగుర వేయకుండా ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆంక్షలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ముజాహిద్‌పూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థి**

## జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక




కులకచర్ల, నవంబర్ 19 : ముజాహిద్‌పూర్ ఆదర్శపాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. మంగళవారం మండల పరిధి లోని ముజాహిద్‌పూర్ ఆదర్శ పాఠశాలలో జాతీయ క్రీడలకు ఎంపికైన బృహదీశ్వర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 18న మెదక్‌జిల్లాలోని చేగుంటలోని రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో అండర్ 14లో తమ పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థిని టీచర్లు అభినందించారు.

## చికిత్స పొందుతూ బాలిక మృతి

ధారూరు, నవంబర్ 19: వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నం చేసిన బాలిక చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ధారూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. మంగళవారం పోలీసులు, స్థానికులు తెలి పిన వివరాలు ఇలా ఉన్నాయి. దోర్నాల్ గ్రామానికి చెందిన బాలిక (16)ను, కుక్కింద గ్రామానికి చెందిన కొనింటి శ్రీకాంత్ (20) రెండు సంవత్సరాల క్రితం పెండ్లి చేసుకున్నాడు. ఈ వివాహానికి శ్రీకాంత్ తల్లిదండ్రులు వెంకటమ్మ, యాద య్య సహకరించారు. కొంత కాలం వారి జీవితం హాయిగానే కొనసాగింది. కాగా కొన్ని రోజుల నుంచి శ్రీకాంత్ బాలికను తరచూ కొడుతుండేవాడని, అత్త మామ, ఆడపడుచు అందరూ కలిసి ఆమెను దిక్కులేని దానివంటూ తిడుతూ ఇంట్లో ఉన్న బియ్యం మొత్తం నువ్వే తింటావని, ఏం పని రాదని సూటిపోటీ మాటలతో వేధించేవారు. కొంతకాలంగా కుటుంబ సభ్యులతో వేధింపుల గురించి తెలిపింది. అయినా వేధింపులు ఎక్కువ కావడం తో గత శనివారం సాయంత్రం కుక్కింద గ్రామంలోని శ్రీకాంత్ నివాసంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిందని పోలీసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తాగిన మైకంలో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

తాండూరు రూరల్, నవంబర్19: ఓ వ్యక్తి ఉరేసుకొని మృతి చెందిన సంఘటన కరణ్‌కోట పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...తాండూరు మండలం, ఐనెల్లి గ్రామానికి చెందిన బోయిని గోపాల్ (36)మద్యం తాగిన మైకంలో ఇంట్లోని దూలానికి లుంగీతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. మృతుని భార్య బోయిని వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

## ఉస్మానియాలో పందికొక్కుల సంచారం!

సుల్తాన్‌బజార్, నవంబర్ 19: ఉస్మానియా దవాఖానలో పందికొక్కుల సంచారం.. అంటూ పలు సామాజిక మాధ్యమాలలో వస్తున్న వీడియో వైరల్‌గా మారింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ మంగళవారం దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు దవాఖాన క్యాజువాల్టీలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాఖేశ్ సహాయ్‌తో కలిసి పర్యవేక్షించి, స్వయంగా రోగులతో మాట్లాడారు. అక్కడ అందుతున్న వైద్య సేవల పట్ల ఆరా తీశారు. దవాఖానలో కొనసాగుతున్న పారిశుధ్యం, పరిశుభ్రత, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సెక్యూరిటీ, పారిశుధ్య విభాగం సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలను జారీ చేయాలని సూపరింటెండెంట్‌కు సూచించారు. వాస్తవాలు తెలుసుకోకుండా సామాజిక మాధ్యమాలలో దవాఖాన ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రయత్నించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన ఉస్మానియాలో పందికొక్కుల సంచారం.. అనే వీడియో పాతదని, గతంలో తీసిన పాత వీడియోలను యూట్యూబ్ ఛానల్‌లో ప్రసారం చేశారని సూపరింటెండెంట్ డాక్టర్ రాఖేశ్ సహాయ్ తెలిపారు. క్షేత్ర స్థాయిలో వివరాలను తెలుసుకొని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.

### నేడు సంతకాల సేకరణ

బంజారాహిల్స్, నవంబర్ 19: జూబ్లీహిల్స్‌లోని డా.బీఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి చెందిన 10 ఎకరాల స్థలాన్ని జేఎన్‌ఏఎఫ్‌ఏయూకు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం యూనివర్సిటీ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని జేఏసీ చైర్మన్ ప్రొ.పల్లవీ కాబ్డే, కన్వీనర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం యూనివర్సిటీ ప్రాంగణంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన యూనివర్సిటీ భవిష్యత్తును దెబ్బతీసేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా బుధవారం సం తకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు డా.వేణుగోపాల్‌రెడ్డి, డా. ఎల్వీకే. రెడ్డి, డా. బానోత్ ధర్మ, డా.రజిత, డా. అవినాశ్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

**200 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం**

మన్సూరాబాద్, నవంబర్ 19: రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న కేసులో ముగ్గురిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. గోల్కొండకు చెందిన సయ్యద్ ఫయాజ్ (35) వ్యాపారి. బాలాపూర్, కొత్తపేటకు చెందిన సర్వర్ అహ్మద్‌ఖాన్ (45) డ్రైవర్. నాందేడ్‌కు చెందిన సూర్యవంశీ జీవన్ (33) లారీ డ్రైవర్. సయ్యద్ ఫయాజ్ టీకేఆర్ కమాన్, మీర్‌పేట, సరూర్‌నగర్, కర్మాన్‌ఘాట్, ఎల్బీనగర్, చైతన్యపురిలో పలువురి వద్ద నుంచి కిలోకు రూ.15ల చొప్పున రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నాడు. ఆ బియ్యం జహీరాబాద్‌కు తరలించి నవీద్ అనే వ్యక్తికి కిలోకు రూ. 20ల చొప్పున విక్రయిస్తున్నాడు. పలు ప్రాంతాల నుంచి సేకరించిన రేషన్ బియ్యంను శ్రీనివాస కాలనీలోని రెండు షట్టర్లలో నిల్వ చేస్తున్నాడు. ఈ బియ్యం లారీలో జహీరాబాద్‌కు తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. ఈ మేరకు మంగళవారం అర్ధరాత్రి పోలీసులు లారీలో లోడ్ చేసిన 200 క్వింటాళ్ల రేషన్ బియ్యం, లారీ, టాటా ఏస్ గూడ్స్ వాహనాన్ని సీజ్ చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన సయ్యద్ ఫయాజ్‌తో పాటు లారీ యజమాని సూర్య వంశీ జీవన్, డ్రైవర్ సర్వర్ అహ్మద్‌ఖాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.